


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
17-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 167

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# పౌరసేవల తీరు ప్రశంసనీయం

డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా

ఆర్టీజీఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్

టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు




2లో



# గులాబీకి ముల్లుగా మారిన కవిత

బీఆర్ ఎస్ శ్రేణులో గందరగోళం

కవిత చేల్చే ఓటు బీఆర్ ఎస్‌కు భారీ నష్టం

త్వరలో పార్టీ ప్రకటించనున్న కవిత

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణలో పూర్వవైభవం కోసం పోరాడుతున్న నేపథ్యంలో ఆపార్టీకి చెందిన ఇంటి పోరే పార్టీకి శాపంగా మారిందని పలువరు అనుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టే దిశగా అడుగులు వేయడం గులాబీ బాటలో ముళ్ల కంచెగా మారుతోంది. పైకి బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మవిశ్వాసం ప్రకటిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో కవిత చీల్చే ప్రతి ఓటు పార్టీ పునాదులను కదిలిస్తుందని తాజా పరిణామాలు నిరూపిస్తు న్నాయి.మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం అడుగులు

మిగతా 2లో

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు

సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

2లో

# జెఇఇ మెయిన్ ఫలితాల విడుదల

వందశాతంతో సత్తా చాటిన ముగ్గరు తెలుగు విద్యార్థులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16:** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) పేపర్-1 ఫలితాలు వచ్చేశాయి.

# సీఎం కుర్చీపై నజర్

ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో )

కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. తన రాజకీయ జీవితంలో అంతిమ లక్ష్యమేంటో ప్రకటించేశారు. మంత్రి పదవి ఇస్తానన్న హామీని అధిష్ఠానం నిలబెట్టుకోకపోవడంపై పలుమార్లు ఆవేదన, ఆక్రోశం వ్యక్తం చేసిన రాజగోపాల్ రెడ్డి ఈసారి మాత్రం తన గళాన్ని గట్టిగానే వినిపించారు. మంత్రి పదవి ఇవ్వకపోతే ఇక ముఖ్యమంత్రి పదవిపైనే గురి పెడతానని బహిరంగంగా ప్రకటించారు. ఆయన ఆవేదనతోనే ఈ వ్యాఖ్యలు చేసినా.. అంత తేలిగ్గా కొట్టిపారేయాల్సినవి కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## రాజగోపాల్ రెడ్డి సంచలన ప్రకటన

- మంత్రి పదవి ఇవ్వకపోతే ముఖ్యమంత్రి..
- పదవినే టార్గెట్ చేస్తానన్న సీనియర్ నేత
- రెండున్నరేళ్లుగా నిరీక్షిస్తున్నా
- అధిష్ఠానం పట్టించుకోకపోవడంతో అసహనం
- రాష్ట్రంలో హీటెక్కనున్న రాజకీయాలు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన అసంతృప్తిని మరోసారి బహిరంగంగా వ్యక్తం చేశారు. మంత్రి పదవి కోసం రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నా.. అధిష్ఠానం పట్టించుకోకపోవడంతో తీవ్ర అసహనానికి లోనయ్యారు. తనకిచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని, లేదంటే

- మిగతా 2వ పేజీలో




# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ వినియోగం

- సానుకూల దిశగా ఆలోచిస్తేనూ మేలు
- దుర్వినియోగం చేస్తే దుష్ఫలితాలు తప్పవు
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద్ వెల్లడి
- ఎఐ సదస్సుకు భారీగా భద్రతా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఏఐను దుర్వినియోగం చేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు



ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు

రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి

మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా

# గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల ఎంపిక

మెజార్టీ చైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం

ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా

హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం

ఎక్స్ అఫీషియో సభ్యులల బలంతో కాంగ్రెస్ పైచేయి


ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్

కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన

కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి

కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో మున్సిపల్ చైర్మన్లు, వైఎస్ చైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా





# ఇక ఈ అవమానాన్ని భరించలేను

పార్టీలో కొనసాగడం కష్టంగానే ఉంది

జగిత్యాలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు

మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన

**జగిత్యాల, ప్రభాత సూర్య :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని,

# రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

# సీఎం కుర్చీపై నజర్

ఇకపై మంత్రి పదవి కాకుండా ముఖ్యమంత్రి పదవినే టార్గెట్ చేస్తానని ప్రకటించారు. ఈ ప్రకటన ద్వారా అటు కాంగ్రెస్ అధిష్ఠానంతోపాటు ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. వాస్తవానికి 2023 డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పుడే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాల్సింది. ఆ ఎన్నికలకు ముందు బీజేపీలో ఉన్న రాజగోపాల్ రెడ్డిని తిరిగి కాంగ్రెస్ లోకి రప్పించేందుకుగాను.. పార్టీ అధికారంలోకి వస్తే ఆయనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు ఎన్నికల్లో ఆర్థిక వనరుల పరంగా కూడా పార్టీ ఆయనను ఉపయోగించుకుంది. కానీ, తీరా అధికారంలోకి వచ్చాక హ్యాండిచ్చింది. ఇందుకు పలు కారణాలు చెప్పింది. ప్రధానంగా తన సోదరుడు వెంకట్ రెడ్డిని క్యాబినెట్లోకి తీసుకున్నందున.. అన్నదమ్ములిద్దరికీ అవకాశం ఇవ్వడం కుదరని చెప్పారు. పైగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారని, సామాజికవర్గం పరంగా కూడా రెడ్లకు ఎక్కువ సంఖ్యలో మంత్రి పదవులు ఇవ్వలేమని తెలిపింది. ఇప్పటిదాకా ఇవే కారణాలు చెబుతూ వచ్చింది.

**విస్తరణలోనూ చాన్స్ దక్కకపోవడంతో..**

రేవంత్ రెడ్డి క్యాబినెట్ ను విస్తరించిన సమయంలోనూ రాజగోపాల్ రెడ్డికి అవకాశం దక్కకపోవడం ఆయనను మరింత అసంతృప్తికి గురిచేసింది. అయితే మరో రెండు బెర్తులు ఖాళీగా ఉండడంతో కొంత ఆశావహ దృక్పథంతో ఎదురుచూశారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల



ఢిల్లీకి వెళ్లివచ్చిన సందర్భంగా ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సుముఖంగా లేదని చెప్పడం రాజగోపాల్ రెడ్డిలో ఆవేదనతోపాటు ఆగ్రహాన్నీ నింపినట్లు తెలుస్తోంది. విస్తరణ సమయం నుంచే ఇటు ప్రభుత్వ కార్యక్రమాల నుంచి, అటు పార్టీ కార్యక్రమాలకూ దూరంగా ఉంటూ వస్తున్నారు. పైగా ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తన మునుగోడు నియోజకవర్గంపైనే దృష్టి పెట్టి పూర్తి స్థాయిలో అక్కడికే పరిమితమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు.. మునుగోడును రాజగోపాల్ రెడ్డి సొంత సామ్రాజ్యంగా మార్చుకున్నారన్న ఆరోపణలకు కూడా కారణమయ్యాయి. అయితే.. పార్టీపై, ప్రభుత్వంపై ఎంత అసంతృప్తి ఉన్నా.. తన సోదరుడు మంత్రిగా ఉండడంతో దేనినీ బహిరంగంగా వ్యతిరేకించలేని ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని సంఘటనలు ఆయనను ఇంకా మాట్లాడకుండా ఉండలేని స్థితికి తీసుకొచ్చాయి.

**'నేనే రాజు.. నేనే మంత్రి' ప్రభావంతోనే..**

సోదరుడి కోసం రేవంత్ సర్కారుపై మాట్లాడకుండా మౌనం వహిస్తున్న రాజగోపాల్ రెడ్డికి ఇటీవలి ఓ పరిణామం మరింత ఆగ్రహం తెప్పించినట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ.. మరో పదిన్నరేళ్లు తానే ముఖ్యమంత్రినని, 'నేనే రాజు.. నేనే మంత్రిని' అంటూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలెవరూ స్పందించకపోవడంపై రాజగోపాల్ రెడ్డిలో అసహనం రేపింది. ఇది జరిగిన మరుసటి రోజే మునిసిపల్ ఎన్నికల ఫలితాలు రావడంతో.. ఆ సందర్భంలో తన కార్యకర్తల నుద్దేశించి తన మనసులోని మాటను బయట పెట్టారు. అయితే రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ గానే రాజగోపాల్ రెడ్డి తన టార్గెట్ సీఎం పదవేనని ప్రకటించారన్నఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు.. తన వ్యాఖ్యలతో కాంగ్రెస్ లో రాజకీయంగా హీట్ పెంచారని కూడా అంటున్నారు. ఇంత జరిగినా మంత్రి పదవి ఇవ్వకపోతే.. ముఖ్యమంత్రి పదవి దిశగా రాజగోపాల్ రెడ్డి కార్యాచరణ ఎలా ఉండబోతుందన్నది చూడాల్సి ఉంది.

# పౌరసేవల తీరు ప్రశంసనీయం

**అమరావతి, ప్రభాత సూర్య :**డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానిం చామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, దయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, అమెజాన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు.

# గులాబీకి ముల్లుగా మారిన కవిత

వేయడం, గులాబీ దళానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మున్సిపల్ ఎన్నికల తరువాత కవిత చేసిన వ్యాఖ్యలు వ్యాఖ్యలు బీఆర్ ఎస్ పునాదులను కదిలిస్తున్నాయనే చెప్పవచ్చు.మున్సిపల్ ఎన్నికల్లో కవిత తన మద్దతుదారుల ద్వారా 'సింహం' గుర్తుకు మద్దతు ఇచ్చి క్షేత్రస్థాయిలో తన బలాన్ని నిరూపించుకున్నారు.. ఇది కేవలం యాదృచ్ఛికం కాదు, ఒక పక్కా వ్యూహంతో జరిగిన రాజకీయ దాడి అని విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చీల్చే ప్రతి ఓటూ నేరుగా బీఆర్ఎస్ ఖాతా నుంచే మైనస్ అవుతుండటం ఆ పార్టీ అగ్ర నాయకత్వాన్ని ఆందోళనలో పడేసింది.కవిత తన విమర్శనాస్త్రాలను కేవలం ప్రత్యర్థి పార్టీల వైపు కాకుండా సొంత సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావుల వైపు మళ్లించడం ఇక్కడ ఆసక్తి రేపుతోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను గాలికి వదిలేశారంటూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. తండ్రి కేసీఆర్ పట్ల అపారమైన గౌరవం ప్రకటిస్తూనే, ప్రస్తుత పార్టీ నిర్వహణపై ఆమె నిప్పులు చెరుగుతున్నారు. దీనివల్ల పార్టీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం కవిత వైపు చూసే అవకాశం ఏర్పడింది. బీఆర్ఎస్‌లో తలెత్తిన శూన్యతను తన వైపు తిప్పుకోవడంలో ఆమె సఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం కవిత తన రాజకీయ ఎజెండాలో బీసీ సామాజిక వర్గాన్ని ప్రధాన అస్త్రంగా ఎంచుకుని ముందుకు సాగుతున్నారు."ఇది కేవలం టీజర్ మాత్రమే అసలు సినిమా ముందుంది" అంటూ ఆమె ఇచ్చిన వార్నింగ్, రాబోయే రోజుల్లో పోరు మరింత ముదురుతుందని సంకేతాలిచ్చింది.

# గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

కొన్నిచోట్ల ఎక్స్ అఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేంవత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగావేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముగ్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణెళిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు.

# జెఇఇ మెయిన్ ఫలితాల విడుదల

సోమవారం ఉదయం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒక విద్యార్థి 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్ -1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. జనవరి 29న నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలను తర్వాత ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,55,293మంది రిజిస్టర్ చేసుకోగా.. 13,04,653 మంది (96.26?) హాజరయ్యారు. ఈ ఫలితాల్లో మొత్తంగా 12మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి నరేంద్రబాబు గారి మహిత్, పసల మోహిత్, తెలంగాణ నుంచి వివాన్ శరద్ మహిశ్వరి ఉన్నారు. మరోవైపు, జేఈఈ మెయిన్ మలి విడత పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ పక్రియ కొనసాగుతోంది. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తుంటారు.

# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ వినియోగం

కాబట్టి దేశప్రజలందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లోని ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత లేకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కృత్రిమ మేధ వినియోగంపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఈ సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఇదిలావుంటే దేశ రాజధాని దిల్లీ వేదికగా 'ఇండియా- ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభమైంది.20వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్, స్విట్జర్లాండ్, యూఏఈ తదితర దేశాల నేతలు హాజరుకానున్నారు. 45కుపైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సదస్సు వేదిక 'భారత్ మండపాన్ని' కృత్రిమ మేధ ఆధారిత నిఘా, ఆధునిక రక్షణ వ్యవస్థలతో శత్రుదుర్భేద్యంగా మార్చారు. వైమానిక దాడులను అడ్డుకునేందుకు భారత్ మండపం కాంప్లెక్స్‌లో అయిదు యాంటీ డ్రోన్ వ్యవస్థలు, నాలుగు ఎయిర్ డిఫెన్స్ గన్‌లను మోహరించారు. ఉగ్రదాడుల వంటి ఘటనలను తిప్పికొట్టేందుకు ఎన్‌ఎస్‌జీ సహా పలు భద్రతా సంస్థలను రంగంలోకి దించారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ, అంతర్జాతీయ వీవీఐపీల భద్రతా బాధ్యతలను ఎస్పీజీకి అప్పగించారు. సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బృందాలు భారత మండపం పరిసరాల్లో భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. దిల్లీ వీధుల్లో 10 వేలమందికిపైగా పోలీసులను మోహరించారు.

# ఇక ఈ అవమానాన్ని భరించలేను

ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. ఛైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం.ఈ ఎన్నిక ముగింపు కాదు.సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు. 'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా.

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ గా బిసి మహిళ చిలుకూరు సుధా ,వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష






**మిర్యాలగూడ ఫిబ్రవరి 16:-( ప్రభాత సూర్య) :** మహిళ జనరల్ రిజర్వేషన్ అయిన మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ గా బిసి సామాజిక వర్గానికి చెందిన చిలుకూరు సుధా బాలకృష్ణ, ఆర్యవైశ్య సమాజానికి చెందిన వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా ఉప ఎన్నికల అధికారి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ప్రకటించారు. ఈ నెల 11న 48వార్డులకు జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 14, బీజేపీ 1, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 1, స్వతంత్రులు ఒకరు ఎన్నిక కాగా 29వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జావెద్ జ్యూడిషల్ కస్టడీలో ఉండటంతో హాజరు కాలేదు. 47 కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హాజరయ్యారు. సబ్ కలెక్టర్ అమిత్ కౌన్సిలర్లందరిని ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం 14మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశం నుండి వెళ్లి పోయారు. చైర్మన్ పదవికి 31వ వార్డు కౌన్సిలర్ చిలుకూరు సుధా నామినేషన్ ఒక్కటే రావడంతో ఎన్నికైనట్లు, అనంతరం వైస్ చైర్మన్ పదవికి 41వార్డు కౌన్సిలర్ గుడిపాటి శిరీష నవీన్ ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సబ్ కలెక్టర్ అమిత్ ప్రకటించారు. పోలీసు బందోబస్తును డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, జె. సోమనర్సయ్య, ఎస్ఐలు నిర్వహించారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, తహసీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, కె.రజినీకాంత్, మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, డిఇఇ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం లివైస్ చైర్మన్ ఇవ్వక పోవడంపై తీవ్ర నిరసన

### జామియతే ఉలేమా రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఎహ్సానుద్దీన్



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 16:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సిపాలిటీలో మైనారిటీలకు జరిగిన తీవ్రమైన అన్యాయం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 48 వార్డులలో కాంగ్రెస్ పార్టీ తరఫున 8 మంది మైనారిటీ అభ్యర్థులకు బీ--ఫారమ్‌లు జారీ చేయగా, వారిలో 7 మంది ఘన విజయం సాధించారు. ఇంత స్పష్టమైన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, మున్సిపల్ ఉపాధ్యక్ష పదవిని ఏ ఒక్క మైనారిటీ కౌన్సిలర్‌కూ ఇవ్వకపోవడం మైనారిటీలపై జరిగిన బహిరంగ అన్యాయం, హామీల ఉల్లంఘనగా తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ రోజు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయ.ఎన్నికలకు ముందు రాష్ట్ర స్థాయి జమీయత్ ఉలేమా నేతలు, మైనారిటీలకు ఉన్న సంఖ్యాబలం, రాజకీయ విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని వైస్ చైర్మన్ పదవిని మైనారిటీ కౌన్సిలర్‌కు ఇవ్వాలని నిరంతరం ప్రతినిధిత్వం చేసినట్లు తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అభ్యర్థికి అందజేసిన వ్రాతపూర్వక వినతిపత్రంలో, అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీలకు గౌరవప్రద ప్రాతినిధ్యం కల్పిస్తామని, అందులో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ఉంటుందని స్పష్టంగా పేర్కొనబడిందని వారు గుర్తు చేశారు.మున్సిపల్ ఎన్నికల అనంతరం జమీయత్ ఉలేమా బాధ్యులు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై ఈ డిమాండ్‌ను మళ్లీ పునరుద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యేకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఉపాధ్యక్ష పదవిని తప్పనిసరిగా మైనారిటీ కౌన్సిలర్‌కు ఇవ్వాలని స్పష్టమైన సూచనలు చేసినట్లు సమాచారమన్నారు. అయితే అన్ని సూచనలు, వాగ్దానాలను పూర్తిగా విస్మరించి, వైస్ చైర్మన్ పదవికి మైనారిటీ కౌన్సిలర్‌ను ఎంపిక చేయకపోవడం పట్ల మైనారిటీ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయన్నారు. రాజకీయ హామీల ఉల్లంఘనే కాకుండా, మైనారిటీల సమూహ అవమానంగా అభివర్ణించారు. మిర్యాలగూడలో మైనారిటీలు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ దానికి ప్రతిఫలంగా నిర్లక్ష్యం ఎదురవుతోందన్నారు. అన్యాయానికి తక్షణ పరిష్కారం లభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారాన్ని వెంటనే పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూడటం, అధికారంలోకి వచ్చిన తర్వాత పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. మైనారిటీల న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే, ఈ విషయం మిర్యాలగూడకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రభావాలు చూపుతుందని హెచ్చరించారు.పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గంభీరంగా పునఃపరిశీలించాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో దాని ఫలితాలు తప్పక కనిపిస్తాయని స్పష్టం చేశారు?



## మున్సిపల్ చైర్ పర్సన్ గా మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్.ఫిబ్రవరి 16. ప్రభాత సూర్య :** ఖయాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా 9వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలుపొందిన మొగుదాల పావని రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మోగుదల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామ కానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంగా ఏర్పడిన తర్వాత మొదటి మహిళ మున్సిపల్ చైర్మన్ గా నియామకమై చరిత్ర సృష్టించారు.

## హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

**సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి16( ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లో హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ముగింపు వేడుకలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొనీ గాలిబ్ బాబా కి పూలు సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వచ్చి బాబా నీ దర్శించుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అని అన్నారు.రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ కి మంత్రి పదవి రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,సిపిఐ నాయకులు దాసరి అంజయ్య,దర్గా ముత్తవల్లి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో వైరం గల్లీలో దోస్తీ

### నర్సాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిజెపి అనైక్యత పొత్తు.

### :నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కామెంట్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 16 :** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ మధ్య ఒక అనైతిక ఒప్పందం కుదిరిందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్రంలో భడే బాయ్ చోటే బాయ్ అనే నిదర్శననికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ దక్కించుకున్న పరిస్థితిని చూస్తే స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్యే అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఈ పరిస్థితిని ప్రజలు ఆశించింది కాదని ఆమె తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు కౌన్సిలర్లను ప్రజలు ఇవ్వగా, బిఆర్ఎస్ పార్టీ కూడా ఐదు కౌన్సిలర్లను ప్రజలు గెలిపించారని, బిజెపి పార్టీకి నాలుగు కౌన్సిలర్లు గెలవగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లో మాత్రం ఒక పద్ధతి అనేది పాటించలేదని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు వచ్చేసరికి, అటు కాంగ్రెస్ పార్టీ ఇటు బిజెపి పార్టీ కలిసిపోయి చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరుపుకున్నారని ఆమె ఎద్దేవా చేశారు. అయితే నేడు ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ ఇద్దరికీ కూడా నా తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు. ఇకపోతే ఏది ఏమైనా నర్సాపూర్ అభివృద్ధిలో తన భాగస్వామ్యం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మేం కూడా బిఆర్ఎస్ పార్టీ తరపున చైర్మన్ గెలుచుకోవాలని శతవిధాల ప్రయత్నం చేశామని అది జరగలేకపోయిందని దాని గురించి బాధపడే పరిస్థితి ఎక్కడ కూడా మాకు లేదని అయితే మున్సిపల్ కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసిన మా సభ్యులు ఐదు మందికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని భవిష్యత్తులో నర్సాపూర్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూనే నర్సాపూర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.

## ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ గా బాలమణి భాస్కర్...



**ఆలేరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ గా బీజన బాలమణి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్డిఓ ఎన్నికల అధికారి కృష్ణారెడ్డి వారితో పదవీ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బాలమణి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతఇస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. నాకు ఓటు వేసిన గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సంచార జాతులుగా ఉన్న గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్ కే దక్కుతుంది

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాత సూర్య) :** తండాల్లో చెట్టుకొకరు పుట్టుకొకరుగా సంచార జాతులుగా ఉన్న గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసి ఒకటిగా చేసిన సేవాలాల్ మహారాజ్ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను కైతలాపూర్ రాఘవేంద్ర బస్తీలో కైలా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలు నిరుపమానమన్నారు. సంచార జాతులుగా ఉన్న నాయక్ లను అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన సేవాలాల్ సేవలు కీర్తించదగినవన్నారు. బంజారాలకు సంబంధించి అన్నివేళలా అందరికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రతన్ నాయక్, భీమ్లా, హరి, బౌసింగ్, స్వామి గౌడ్, భీమారావు, కిషన్, కృష్ణ, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, కర్నే పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మొఇజ్, కృష్ణ రాజ్ పుత్, హుస్సేన్, గాదె శివ చౌదరి, సలీం, హరిప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ రామలింగేశ్వర స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

### ప్రతి శివరాత్రికి దర్శనానికి వచ్చే భక్తులకు అన్న సమారాధన చేయడం అభినందనీయం

### మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాత సూర్య) :** శ్రీ రామలింగేశ్వర స్వామి దయవలన ఈ సంవత్సరం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కీసర మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు అధ్యక్షుడు చిన్న మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర్ పటేల్, కోశాధికారి రమేష్ పటేల్ శివరాత్రికి దర్శనాని కోసం వచ్చే భక్తులకు అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్నూరుకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రతి శివరాత్రికి దర్శనాని కోసం వచ్చే భక్తులకు అన్న సమారాధాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు వచ్చి వెళ్లే భక్తులందరి పైన ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శులు కర్ర వెంకటేశ్వర్లు పటేల్, కార్య నిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, జిల్లా అధ్యక్షులు అల్పూరి ప్రదీప్ పటేల్, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి పంతుల మల్లయ్య పటేల్, ప్రచార కార్యదర్శి పెరుమాల రాజకుమార్ పటేల్, ఏనుగుల వెంకటేశ్వర్లు, లక్కాకుల సురేష్ పటేల్, పుప్పాల లక్ష్మీకాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయ శివపార్వతుల రథోత్సవం




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం శివపార్వతుల రథోత్సవం సందర్భంగా నిర్వహించారు. పుర విధులు కూడా తిరుగుతూ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లోడ రవి, దేవాలయం కమిటీ చైర్మన్ కొండూరు శేఖర్, మంచాల లింగస్వామి, నోముల వెంకట్ రెడ్డి, దాసరగొని జంగయ్య, వంగూరి కృష్ణయ్య, జి. వెంకటాచారి, చుక్క నరసింహ, దొడ్డి మధు, చెరుకు హరి, మల్లేష్, శివ, నవీన్ సాయి మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవశీ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి







**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం ( ప్రాచీన శివాలయం) మహాశివరాత్రి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణం నిర్వహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం ప్రాచీన శివాలయ అధ్యక్షులు పాలకూర సతీష్ గౌడ్ దంపతులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దంపతులను సన్మానించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో శివాలయ అధ్యక్షులు పాలకూర సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు పాలకూర గిరి గౌడ్, యాదగిరి గౌడ్, వీరమల్ల కేశవులు గుప్తా, ప్రధాన కార్యదర్శి సూర పెల్లి జవహర్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా మొగుదాల

# పావని రమేష్ గౌడ్ ఏకగ్రీవం

- మున్సిపల్ వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్ నియామకం...
- మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం...
- బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ విధానానికి మునుగోడు లో ఫలితం..
- చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీల చైర్మన్ వైస్ చైర్మన్ లను బీసీలకు పట్టం...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**చౌటుప్పల్.ఫిబ్రవరి 16. ప్రభాత సూర్య :** మునుగోడు నియోజకవర్గంలోని చండూరు,చౌటుప్పల్ మున్సిపాలిటీల చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను మునుగోడు ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి బీసీలకు కేటాయించారు . యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండవ చైర్మన్ గా 9వ వార్డు నుండి కౌన్సిలర్గా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మొగుదాల పావని రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్ ను కౌన్సిల్ సభ్యుల సహకారంతో నియమించారు.వీరిద్దరు కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం. అలాగే చండూరు చైర్మన్ గా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్గా రజక సామాజిక వర్గానికి చెందిన భాతరాజు దశరథను నియమించారు. చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మహోత్సవం అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ....**

రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేసే విధంగా దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న దాన్ని తాను మునుగోడు నియోజకవర్గంలో చేసి చూపించామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎక్కువగా గౌడ,పద్మశాలి కులస్తులు ఉండడంతో కౌన్సిలర్ల మెజార్టీ మేరకు మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను యువకులకు అప్పగించానని దీనిలో రెడ్డి సామాజిక వర్గం తప్పుగా అర్థం చేసుకోవద్దని తెలిపారు.తనను నమ్ముకొని పార్టీలోకి వచ్చిన వ్యక్తి బత్తుల వాణి విప్లవ్ కూడా చైర్మన్ పదవికి అర్హులన్నారు. మొగుదాల రమేష్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా తన







వెంటే ఉండి కొన్నిసార్లు టికెట్ కోల్పోయిన కానీ పార్టీ కోసం పని చేశాడని కావున చైర్మన్ గా ప్రకటించానన్నారు. బత్తుల విప్లవ కుమార్ గౌడ్ యువకుడు భవిష్యత్తులో అవకాశాలుంటాయి కావున వారికి కూడా ఎల్లప్పుడూ తన సపోర్ట్ ఉంటుందని తెలిపిన ఎమ్మెల్యే తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ హైదరాబాద్ కు అతి తక్కువ దూరంలో ఉండడంతో, పర్సనల్ ఎక్కువగా ఉండడంతో రానున్న రోజుల్లో జనాభా పెరుగుతుంది కావున దానికి తగిన మౌలిక వసతులు అందజేస్తామని తెలిపారు. 17 వార్డు ఏకగ్రీవం జరిగిందని దీనిలో పస్తం గంగరాములుకు ఎక్కడ డబ్బుల ప్రస్తావని రాలేదన్నారు.తన మాట గౌరవం పై అతనికి కో ఆప్షన్ ఇస్తా అంటే అతను నామినేషన్ విత్ డ్రా చేసుకున్నాడన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఖండించారు. చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మహోత్సవంలో చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం





**కడప, ఫిబ్రవరి 16(ప్రభాత సూర్య):** కడప పరిధిలోని బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఘనంగా రాయల జాతీయ మహాకవి సమ్మేళనం, శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అల్లం రంగనాయకులు, అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. సభకు మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్ తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అలాగే విరజానంద స్వామి తదితర విశిష్ట అతిథులు హాజరయ్యారు. కవుల సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన గోమూత్రానికి పాలకంటే అధిక ధర లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న ఔషధాలు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ, పర్యావరణ అనుకూల ఔషధాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా, డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ రచించిన “చీని, బత్తాయి, నిమ్మ” పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## విద్యాధికులు అయినా మున్సిపల్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారంలో తడబాట్లు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ కు ఎన్నికైన వారిలో నిరక్షరాస్యులు కొంతమంది ఉండగా అత్యధికులు అక్షరాస్యులున్న ప్రమాణ స్వీకారం చేయడంలో తడబాటు పడ్డారు. 48 కౌన్సిలర్లలో 47 మంది ప్రమాణం చేయగా పదాలు ఉచ్చరించలేక పోయారు. ముస్లిం కౌన్సిలర్లు ఒకరు ఉర్దూలో అల్లాహ్ సాక్షిగా బాధ్యతలు స్వీకరించగా, ఏడుగురు భగవంతుడు, ఆత్మసాక్షిగా ప్రమాణం చేయగా ఒక కాంగ్రెస్ కౌన్సిలర్ అన్నదాత బిఎల్ఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తుండగా సబ్ కలెక్టర్ అమిత్ జోక్యం చేసుకుని అలాకాదు భగవంతుడు, ఆత్మ సాక్షిగా ప్రమాణం చేయాలని కోరడంతో మళ్లీ ప్రమాణం చేశారు. ఎన్నికైన వారిలో పదకొండు మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, పదకొండు మంది గ్రాడ్యుయేట్లు, 17మంది అండర్ గ్రాడ్యుయేట్లు, నల్గురు విద్యార్హతలు పేర్కొనకపోగా మిగిలిన వారు నిరక్షరాస్యులున్నారు. చైర్మన్ సుధా గ్రాడ్యుయేట్ కాగా వైస్ చైర్మన్ శిరీష అండర్ గ్రాడ్యుయేట్ గా నామినేషన్ పత్రంలో పేర్కొన్నారు.






## హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లో హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉర్సు ముగింపు వేడుకలో భాగంగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై దర్గాను దర్శించుకున్నారు . ఈ సందర్భంగా గాలిబ్ బాబా కి పూలు సమర్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వచ్చి బాబా నీ దర్శించుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సులేమాన్,ఎండి గౌస్,షేక్ ఫిరోజ్,మహ్మద్ హర్షద్, సికిలమెట్ల సాయి,ఈసం శివకుమార్, సాధక్ ఖురేసియా,వహీద్,సోయల్,నిరపమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

**నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణ.**

**కార్మికులకు దక్కని కనీస వేతనాలు.**

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటుక బట్టీలు.**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొత్తగూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల దందా యథేచ్ఛగా కోనసాగుతుంది.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు అనుమతులు లేకుండానే ఇటుక బట్టీ దందా నిర్వహిస్తున్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోజు రోజుకు పుట్ట గొడుగుల్లా ఇటుక బట్టీలు పుట్టుకొస్తున్నాయి.ఇటుక బట్టీలు కార్మికుల బతుకులను ఛిద్రం చేస్తుండడంతో పాటు జీరో వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు.అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులు బట్టీలో పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.కొత్తగూడెం. నాగారం .సోల్కపల్లి గ్రామాల మధ్య వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిసున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ వ్యాపారులు ఎలాంటి పన్నుల చెల్లింపును చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.కొందరైతే వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు వాగులు ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలు తయారు చేయడానికి అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు.ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీ పన్ను చెల్లించడం లేదు.నిబంధనల ప్రకారం ఒక క్యూబిన్ మీటర్ మట్టిని తవ్వితే రాయల్టీ కింద 42 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.ఒకవేళ ఇటుక బట్టీ యజమాని లక్ష ఇటుకలు తయారు చేస్తే 6000 రూపాయల వరకు చెల్లించాల్సి ఉంటుందనీది నిజమైతే కానీ వ్యాపారులు మాత్రం అదేమీ పట్టించుకోవడం లేదు ఇలాంటి వారిపై ప్రభుత్వ అధికారులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.

### కార్మికులకు దక్కని భరోసా


ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయింది.ఒడిస్సా. మహారాష్ట్ర.బీహార్.ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల నుండి తక్కువ డబ్బులకు కార్మికులను తీసుకొచ్చి పని చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్ రూపంలో చెల్లించి పలు గ్రామాలకు తీసుకొచ్చి పని కల్పిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలను ప్రకారం పని చేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి.అదేవిధంగా కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించాలి, వారు ఎక్కడైతే పనిచేస్తారో అక్కడే వారు ఉండడానికి రేకులతో షెడ్డు నిర్మాణం స్నానం చేయడానికి బాత్రూం,మురుగుదొడ్లు తాత్కాలికంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.కానీ ఇటుక బట్టీల యజమానులు మాత్రం అవేమీ పట్టనట్లు కార్మికుల బతుకులతో చెలగాటమాడుతున్నారు.

### ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం

ఆరు నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలంతా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో ఉండాలి.కానీ ఇటుక తయారు చేసే కార్మికుల పిల్లలు చదువుకు దూరంగా ఉంటూ వారి బాల్యం ఇటుక బట్టీల్లోనె మగ్గుతొంది.తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలోనే నిమగ్నమవుతున్నారు. విద్యాశాఖ కార్మిక శాఖ అధికారుల పట్టింపు లేకపోవడంతో వారి బాల్యం బుగ్గిపాలవుతోంది.ఈ విషయంపై హత్నూర తహసిల్దార్ వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి రాలేదని ఎక్కడైతే ఇటుక బట్టీలు చలామణి అవుతున్నాయో అధికారులను పంపి తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ఫర్విన్ షేక్ తెలిపారు.


### నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణ

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల నిర్వహణ చేయాలంటే గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులతో పాటు కార్మిక శాఖ విద్యుత్ శాఖ రవాణా శాఖ ఫారెస్ట్ శాఖ,తదితర శాఖల వద్ద అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.ప్రజలు నివసించే ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ప్రధాన రహదారికి ఇరువైపులా 200 మీటర్ల దూరంలో ఇటుక బట్టిని ఏర్పాటు చేయాలి.కానీ అదేమీ పట్టనట్టు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇటుక బట్టీల నిర్వహణ కొనసాగిస్తున్నారని, ఎటువంటి నియమాలు పాటించకుండా జనవాసాల మధ్య బట్టీలు ఏర్పాటు చేయడంతో దాని నుంచి వచ్చే కాలుష్యం, పొగ వలన ప్రజలకు చాలా ఇబ్బందులతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.



## పెబ్బేరు మున్సిపాలిటీలో చైర్మన్ కాంగ్రెస్ క్రైవస్తాం

### చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్.. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సుమిత్ర




**పెబ్బేరు. ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో. వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్. మున్సిపల్ కమిషనర్ కాజా ఆరిఫ్ దిన్ ఆధ్వర్యంలో. ఉదయం11 గంటలకు. అధికారికంగా . 1 వ వార్డు. ఎద్దుల కరుణశ్రీ. 2.వ వార్డు. సుమిత్ర. 3 వ వార్డు. హరి శంకర్ నాయుడు. 4.వ వార్డు. జమ్ములమ్మ 5.వ వార్డు భాగ్యలక్ష్మి. 6 వ వార్డు తాటికొండ కృష్ణ. 7వ వార్డు. శివ సాయి. 8.వ వార్డు. శివప్రసాద్ రెడ్డి. 9.వ వార్డు. అక్కి శ్రీనివాస్ గౌడ్. 10.వ వార్డు. మంగరాయి మన్యం. 11వ వార్డు. ఎండి పర్వీన్. 12. వ వార్డు సౌజన్య .తో పాటు 12 మంది కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఏడు మంది. ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి తో ఎనిమిది మంది కలిసి. చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్. వైస్ చైర్మన్.సుమిత్ర ను వారు ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర. మున్సిపాల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే వారికి పూల బోక్కే తొ ఆహ్వానించారు. చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. పెబ్బేరు మున్సిపాలిటీ. ప్రజలు నన్ను గెలిపించి చైర్మన్ గా ప్రజలందరూ నన్ను ఆశీర్వదించినందుకు నేను పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలకు ముందు ఉండి పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు. అధికారులు. మున్సిపల్ సిబ్బంది. పాల్గొన్నారు

## పదవులు శాశ్వతం కాదు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

### మున్సిపాలిటీ ల కొత్త పాలకవర్గాలకు రాజగోపాల్ రెడ్డి సచన



**చండూరు, ఫిబ్రవరి 16( ప్రభాత సూర్య):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ లో నూతంగా ఎన్నికైన చైర్మెన్, వైస్ చైర్మెన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం,ఆత్మీయ సన్మాన సమావేశంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... పదవులు శాశ్వతం కాదు,అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి. నమ్మకం తో గెలిపించిన ప్రజలకు అండగా ఉండాలి. అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకపడింది.అధికారం లో ఉన్నాం మునుగోడు అభివృద్ధి కి ప్రభుత్వం సహకరించాలి. హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాలలో చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి. గతం లో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన చైర్మెన్,కౌన్సిలర్లు పార్టీలు మారి ప్రజలను మోసం చేశారు. గతంలో గెలిచినవారు పార్టీలు మారి మోసం చేశారు.ఇప్పుడు గెలిచిన వారు ఎవరు పార్టీలు మారకుండా ఆత్మవిశ్వాసం తో పని చేయాలి.






## తెలంగాణ పోలీస్ అకాడామీలో గైడింగ్ లైట్ విగ్రహ ఆవిష్కరణ

### లాన్ టెన్నిస్ కోర్టు ప్రారంభం

**గండిపేట : ప్రభాత సూర్య:** ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో సోమవారం గైడింగ్ లైట్ విగ్రహాన్ని డైరెక్టర్ అభిలాష బిస్ట్ ఆవిష్కరించారు. అనంతరం అకాడమీలో ఏర్పాటు చేసిన నూతన లాన్ టెన్నిస్ కోర్టును కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గైడింగ్ లైట్ విగ్రహం మహిళా గౌరవం, సాధికారత, ఆశ, న్యాయం పట్ల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో అజ్ఞానం, అన్యాయంపై వెలుగు విజయం సాధదిస్తుందనే సందేశాన్ని ఈ విగ్రహం అందిస్తుందని తెలిపారు. అకాడమీలో శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు లాన్ టెన్నిస్ కోర్టు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అకాడమీలో వివిధ విభాగాలకు ఇంచార్జీలుగా ఉన్న రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లకు స్పోర్ట్స్ కిట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఇంచార్జీలను వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డి.మురళీధర్, ఎస్.వెంకటేశ్వర్లు, కవిత, కె.ఆర్.కె.ప్రసాద్, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, మరణ, భరత్, వి.శ్రీనివాసరావు, నరహరి, డాక్టర్ ధనజ, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, ఏవో యాదమ్మ, ఇండోర్, ఔట్‌డోర్ డిఎస్‌పిలు, ఇన్‌స్పెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ వైస్ చైర్మన్ కైవసం చేసుకున్న బీజేపీ 13 వ వార్డు కౌన్సిలర్ : వనముల బుచ్చేష్ యాదవ్



ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి16: మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా బీజేపీ పార్టీకి చెందిన వనముల బుచ్చేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుచ్చేస్ యాదవ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనను 13 వ వార్డు నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు, అదేవిధంగా తనను వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న తోటి కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.తను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నుకోవడంతో తనపై ఇంకా బాధ్యత పెరిగిందన్నారు.ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ మున్సిపాలిటీ అభివృద్ధికోసం అవినీతి రహిత పాలనను అందిస్తామన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్యలున్నా వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా నన్నారు.మున్సిపాలిటీలో అవసరమైన చోట అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు, ఏర్పాటు కృషి చేస్తా నన్నారు. అర్హులైన పేదవారికి సొంతింటికల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు ఇప్పించే విధంగా కృషి చేస్తా అన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధికోసం మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చి నర్సా పూర్ మున్సిపాలిటీని సమగ్రాభివృద్ధి చేస్తా నన్నా రు.నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికోసం తను ఎల్లప్పుడూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నన్నారు.

## 23న సంత్ సేవలాల్ జయంతిని జయప్రదం చేయండి: ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 16:-( ప్రభాత సూర్య) :** శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను అధికారికంగా ఈనెల 23న మిర్యాలగూడలో ఘనంగా జరుపుకోవాలని ఎంఎల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మిర్యాలగూడలోని బంజారా భవన్ లో జరిగిన గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో బంజారా సోదరులు నడవాలని కోరారు. తండా నుండి గిరిజన వాడల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు పార్టీలకతీతంగా జరగనున్న సేవలాల్ జయంతి ఉత్సవాలను వినూత్న రీతిలో చేసి సేవాలాల్ గొప్పతనాన్ని ప్రజల్లో తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారికంగా జరిగే కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలన్నరు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, నాగునాయక్ రవితేజ నాయక్, మానియానాయక్,, హాతిరాంనాయక్ సర్పంచులు శంకర్ నాయక్ రవినాయక్ ఉద్యోగ సంఘ నాయకులు మాలోత్ దశరథనాయక్ ధర్మానాయక్, తిరుపతినాయక్ కృష్ణకాంత్ నాయక్ సైదులు నాయక్, మక్లానాయక్ భీమ్లా నాయక్, జనార్దన్ నాయక్, బాబు నాయక్,, శ్రీనునాయక్, రవీందర్ నాయక్, శ్రీహరినాయక్ పాల్గొన్నారు



## కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

- రెండోసారి కౌన్సిలర్ గా గెలుపొందిన మహిళగా గుర్తింపు..
- ఏడో వార్డు అభివృద్ధి నా లక్ష్యం..
- ఏడో వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్. ఫిబ్రవరి 16. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో రెండోసారి జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఏడో వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి రెండవసారి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన అభ్యర్థిగా గుర్తింపు పొందారు. మున్సిపల్ కౌన్సిలర్ గా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏడో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీగా నూతనంగా ఏర్పడినప్పుడు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు కొంతమంది రెండోసారి జరిగిన పురపాలిక ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా ఏడవ వార్డు నుంచి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఒక్కరే గెలుపొందగా మిగతావారు ఓటమిపాలయ్యారు. కౌన్సిలర్ గా కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి వరుసగా రెండవసారి లక్కారం ఏడవ వార్డు గడ్డపై గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.

## ఉప్పలగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చేరుపల్లి వంశస్థులచే ఘనంగా శివరాత్రి వేడుకలు





**గట్టుపల్.ప్రభాత.సూర్య.ఫిబ్రవరి 16:** గట్టుపల్ మండల కేంద్రం లో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పలగట్టు కింద శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో చేరుపల్లి వంశస్థులచే ఘనంగా అభిషేకలు యజ్ఞ పూజ కార్యక్రమలు అన్నదాన నిర్వహించారు ప్రతి ఏటా మహా శివరాత్రి మహటరీత్సవన్నీ పురస్కరించుకుని గత కొన్ని సంవత్సరాలుగా ఉప్పలగట్టు కింద ఉన్న రామలింగేశ్వర దేవాలయానికి చేరుపల్లి వంశస్థులచే అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి చేరుపల్లి భాస్కర్, చేరుపల్లి, చంద్రమోలి,స్వామీ, శ్రీకాంత్ మల్లయ్య,కృష్ణయ్య, శ్రీనివాస్, గణేష్, వెంకటేశం, మల్లికార్జున, మధు ,వెంకటేశం, రాజు, గంగాధర్, మార్కండేయ, జనార్ధన్, శ్రీను, సురయ్య, వినోద్, మల్లికార్జున తరుణ్, విజయ్, నవీన్, శివ, చేరుపల్లి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆహారం విక్రయాలు చేస్తున్న హల్దీరామ్

### మండిపడుతున్న వినియోగదారులు







**గండిపేట్, : ప్రభాత సూర్య:** హైదరాబాద్‌లోని హల్దీరామ్స్ స్వీట్ హౌస్ లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఫుడ్ పదార్థాలను ఆఫర్ పేరుతో అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముగిసిన తేదీ స్వీట్లు, ఇతర తినుబండారాలను తక్కువ ధరకు విక్రయించారని కస్టమర్లు మండిపడుతున్నారు. మురిగిపోయిన స్వీట్లు కొనుగోలు చేసిన పలువురు వినియోగదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఆఫర్” పేరుతో మోసం చేశారని ఆరోపిస్తూ బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆహార భద్రతా అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, ప్రభాత సూర్య:** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్ సెక్షన్, టిఎన్జిఓఎస్, సాయి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రూ.15.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో సాయి కాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలో 250 ఎంఎం డయా సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణం, జాయింటింగ్ పనులను ఈ నిధులతో పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులు జీఎం లక్ష్మి, డీజీఎం రేణుక, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్‌పై వన్-వీక్ బూట్‌క్యాంప్ ప్రారంభం





**గండిపేట్, : ప్రభాత సూర్య:** సమాచార సాంకేతికత, కంప్యూటర్ సైన్స్, బిజినెస్ సిస్టమ్స్ విద్యార్థుల కోసం “సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్” అంశాలపై వారం రోజుల బూట్‌క్యాంప్‌ను విద్యార్థులు పాల్గొనడంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర మోహన్ రెడ్డి ప్రారంభించి, నేటి డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ ముప్పుల గురించి వివరించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు అందించడం ఎంత ముఖ్యమో ఆయన తెలియజేస్తూ, హ్యాండ్స్-ఆన్ శిక్షణ సెషన్లను పూర్తిగా వినియోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన విభాగాధిపతి డాక్టర్ విజయ లక్ష్మి, విద్యార్థులు సెషన్లలో చురుకుగా పాల్గొని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ప్రేరేపించారు. ఈ బూట్‌క్యాంప్‌కు డాక్టర్ ఎం.రుద్ర కుమార్ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. సుప్రజా టెక్నాలజీస్ నుంచి వచ్చిన నిపుణులు ప్రాక్టికల్ సెషన్లు, లైవ్ డెమోన్స్ట్రేషన్లు, ఎథికల్ హ్యాకింగ్ టూల్స్, టెక్నిక్స్‌పై రియల్-టైమ్ అనుభవాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన, సాంకేతిక నైపుణ్యాలు మరింత బలపడుతూ, భవిష్యత్తులో వచ్చే డిజిటల్ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధిలో తీసుకెళ్తా మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ .....





**ఆలేరు, ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీని అభివృద్ధి దిశలోకి తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందని నూతన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు.సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లను అభినందించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి ప్రాధాన్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా పని చేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సమిష్టి కృషితో పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరసి మరియమ్మ, పస్తం ఆంజనేయులు, జుకంటి సంపత్, మల్లెల సరిత, జెట్టా నీరజ, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి గౌడ్ , మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎం.ఎ. ఏజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.




## మంచిరేవులలో ఘనంగా మహాశివరాత్రి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నార్సింగ్ డైమండ్స్ వారియర్స్

**గండిపేట్, : ప్రభాత సూర్య:** మంచిరేవుల మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిరేవుల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందని నార్సింగి సర్కిల్ మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్ అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ షార్ట్ క్రికెట్ టోర్నమెంట్‌లో యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 21 టీంలు పాల్గొన్నాయి. నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ పోటీలలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలకు కప్పులు, రన్నింగ్ కప్పులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ప్రథమ బహుమతి నార్సింగ్ డైమండ్స్ వారియర్స్ జట్టు కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో మంచిరేవుల మాజీ సర్పంచ్ ముత్యాలు, గ్రామ నాయకులు రవి యాదవ్, దుబ్బ మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ పొన్నం ప్రభాకర్, ముఖ్య నాయకులు వాసు, రమణ, కృష్ణ, చిరంజీవి, ఆసిఫ్, వెంకట్, గంగుల మహేందర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## రామ్మోహన్ రావుకు అండగా ఉంటాం

### మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షుడు హరిహరనాథ్ రెడ్డిలు




**గండిపేట్, : ప్రభాత సూర్య:** క్రీడాకారులకు తమ వంతుగా అండగా ఉంటామని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షుడు హరిహరనాథ్ రెడ్డిలు అన్నారు. మణికొండ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు ఫిబ్రవరి 12 నుండి 15 వరకు మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జరిగిన ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ 45 వ నేషనల్ మీట్ లో పాల్గొన్నారు. రాష్ట్ర, అంతర్రాష్ట్రాలలో జరిగిన ఆటల పోటీలలో ఎన్నో పథకాలను సాధించి ఘనత వహించిన మేటి ఆటగాడు అని అభినందించారు. ఈ నేషనల్ మీట్ లో 70 పై చిలుకు వయసు కలిగిన ఆటగాళ్లకు జరిగిన షాట్పుట్ లో పాల్గొని అనితర సాధ్యమైన బంగారు పతాకాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా 5 కే నడక పోటీలలో సిల్వర్ మెడల్ సాధించడం ఎంతో ఆనందదాయకమని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షుడు హరిహరనాథ్ రెడ్డిలు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.





## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### భారత రాష్ట్ర సమితి నాయకులు

**గండిపేట్, : ప్రభాత సూర్య:** ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పని చేయడం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు అన్నారు. నెక్నాంపూర్ డివిజన్ పుప్పాలగూడలోని బాలాజీనగర్ పార్కును అసంపూర్తిగా వదిలిన కారణంగా పిల్లలు ఆటలాడేటప్పుడు గాయాల పాలవుతున్నారని, పార్కు మొత్తం చెత్తా చెదారంతో నిండి వుందని స్థానికుల ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ మేరకు సంబంధిత అధికారులను కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫలితంగా ప్రజాభిప్రాయం మేరకు ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించి అందుకు కారణం అయిన పరికరాలను సరిగ్గా అమర్చడం, ఆట స్థలంను చదును చేయడానికి గాను ఇసుకను తెప్పించి మౌళిక సదుపాయాల పార్కు పనులు మొదలు పెట్టారని, అందుకు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రాజ్ కుమార్, అందె లక్ష్మణ్ రావు, భానుచందర్, బొడ్డు శ్రీధర్, అష్ఫాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కాల్చడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు



**గండిపేట్, : ప్రభాత సూర్య:** వ్యర్థాలను కాల్చడం వల్ల తీవ్రంగా వాయు కాలుష్యం ఎదురవుతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ నుంచి లక్ష్మీగూడ వెళ్లే మార్గంలో కొంతమంది తరచూ వ్యర్థాలను కాలుస్తుండటంతో తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని వివరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను వారంలో రెండు మూడు రోజుల పాటు దహనం చేయడం వల్ల చుట్టుపక్కల నివసించే ప్రజలు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగతో వాతావరణం ముసురుకుపోతుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు. వెంటనే సంబంధిత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇకనైనా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పటాన్‌చెరులో 3వ ధమ్మాయాత్రకు ఘన స్వాగతం పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు





**పటాన్చెరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య :** మండలం లోని లి కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా నుండి నాగార్జునసాగర్ బుద్ధవనం వరకు నిర్వహిస్తున్న 3వ ధమ్మాయాత్ర 2026 ఫిబ్రవరి 2న ప్రారంభమైంది. సుమారు 450 కిలోమీటర్ల మేర సాగనున్న ఈ పవిత్ర ధమ్మయాత్రలో థాయిలాండ్ దేశానికి చెందిన భిక్షువులు మరియు భారతీయ బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఈ యాత్ర ఈ రోజు పటాన్‌చెరు చేరుకోగా, పటాన్‌చెరు అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో భిక్షువులకు, యాత్రికులకు స్వాగతం పలికారు. పూలమాలలతో ఘనంగా ఆహ్వానించి, "జైభీమ్" నినాదాలతో, బౌద్ధ మంగళగీతాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు, బౌద్ధ భక్తులు భారీ సంఖ్యలో హాజరై యాత్రకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గౌతమ బుద్ధుని బోధనలు శాంతి, అహింస, సమానత్వం, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న అసహనం, వివక్ష, ద్వేష రాజకీయాలకు బౌద్ధ ధర్మం శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపుతుందని తెలిపారు. యువత బుద్ధుని సూత్రాలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో సానుకూల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యాత్ర విజయవంతంగా నాగార్జున సాగర్ బుద్ధవనం చేరి దేశవ్యాప్తంగా శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వ సందేశాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గగన్ మాలిక్, ఫ్రా సొంగసాక్ కోవిడ్ , రుద్రారం శంకర్, బల్వంత్, ఆదిత్య రెడ్డి, కోమరగూడెం వెంకటేష్, కృష్ణ, రాజు, విజయ్, స్థానిక నాయకులు, బౌద్ధ భక్తులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు వీ= యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు







**గండిపేట ప్రభాత సూర్య:** రాంబాగ్ చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవాలు జరిగాయి. మూడవ రోజు చివరి రోజు బ్రహ్మాండమైన పుష్పలంకరణ, గణపతి, ఆంజనేయస్వామి, పరమ శివుడు, ఉమామహేశ్వరి అమ్మ వారి, నవగ్రహ దేవాలయ ప్రాంగణం మొత్తం పుష్పలంకరణ కన్నుల పండుగా జరిగింది. అనంతరం సాయంత్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అర్ధరాత్రి 40 వేల మంది భక్తులు ఉమామహేశ్వరి స్వామి వార్ల దర్శనం చేసుకుని అన్నప్రసాదం స్వీకరించారు. భానోదయ హై స్కూల్ విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. శ్రీ ఆంజనేయ భజన మండలి కాశంబావుల, శ్రీ వాగ్దేవి భజన మండలి అమ్డాపూర్, సద్గురు సంకీర్తన భజన మండలి శంషాబాద్ నర్కుడ వారిచే తెల్లవారే వరకు జాగరణతో భజన కార్యక్రమాలు జరిగాయి. ఈ



కార్యక్రమంలో అధ్యక్షులు మోండ్ర నర్సింహా, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు సనివెల్లి కృష్ణ, బర్ల మల్లారెడ్డి, కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య, ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, మోండ్ర కొమురయ్య,మ్యాడం మధుసూదన్, ఎస్. జయానంద్ రెడ్డి, ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, సింగాపురం మహేశ్వర్ రెడ్డి, మోండ్ర అయిలయ్య, పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము, కే. కిరణ్ చారి, కాకులారం కృష్ణ చెట్టిగారి చిన్న నరేందర్, సులిగే వెంకటేష్, కాడెం నర్సింగ్ రావు, కొంగళ్ల ప్రసాద్, ఎస్. బజరంగ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రావుల జగన్, సాబాధ ఆనంద్, సహదేవ రెడ్డి, సులిగే రమేష్, తుల్జగారి శ్రీరాములు, ఎల్. వెంకటేష్, కైల రవీందర్ రెడ్డి, గొరిగి రాజు, బంగి శ్రీనివాస్, పాత్లావత్ రమేష్ నాయక్, మోండ్ర రాజు, యం. బాలసుబ్రమణ్యం, యూ. శ్రీకాంత్, సోమవారం సురేందర్, తాటి రాజు, సాబాధ సత్తయ్య, పవన్ భారతి బీట్కూరి హరినాథ్, పి. బాల్ రెడ్డి, సులిగే అశోక్, బీట్కూరి శ్రీనివాస్, కాడెం సుధాకర్, నల్లింగ్ రమేష్, ఎన్. సోమనాథ్ రెడ్డి, బీట్కూరి సతీష్, ఆర్. రాజశేఖర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి, సులిగే మణికంఠ, హైదర్గూడా యువజన కమిటీ సభ్యులు, హైదర్ గూడ, అత్తాపూర్ గ్రామ యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో 5 మున్సిపాలిటీల విజయాన్ని కేసీఆర్‌కి

# బర్త్‌డే గిఫ్ట్‌గా ఇస్తున్నాం: ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి

**పటాన్చెరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ఆర్సీ పురంలో, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల గెలుపును కేసీఆర్ కి గిఫ్ట్‌గా ఇస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టారని చెప్పారు. 420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒక్కటైనా నెరవేర్చలేదని, అధికార దుర్వి యోగా నికి పాల్పడుతోందని విమర్శించారు. అలాగే కౌన్సిలర్లను కౌంటింగ్ కేంద్రాల నుంచి కిడ్నాప్ చేయడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని, అవినీతి-అభివృద్ధి పోరులో అభివృద్ధి విజయం సాధించిందని పేర్కొన్నారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గంలోని ఐదు మున్సి పాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయానికి మార్గదర్శకత్వం చేసిన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో సమన్వయంతో పని చేసి ఈ విజయాన్ని సాధించామని చెప్పారు. అన్ని మున్సిపాలిటీలలో ఇస్నాపూర్ గెలుపు ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు మరియు సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇంద్రేశం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు:** గోసుల శ్రీనివాస్ యాదవ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.



**గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు:** పట్నం మాణిక్యం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్.

**గడ్డపోతారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు:** ఎంఎల్సీ శంభిపూర్ రాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాలు రెడ్డి, కాటా రాజు.

**ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు:** తెలంగాణ మాజీ ఎస్సీ/ఎస్టీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, విష్ణు వర్ధన్, పృథ్వీ రాజ్, సంపత్.

**జిన్నారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు:** పాల సాయిరాం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, అమీన్పూర్ ఎక్స్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి , మాణిక్ యాదవ్.వారితో పాటు గుమ్మడిదల మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చివరగా ఈ విజయానికి కృషి చేసిన ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తలకు ఆదర్శ్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గోసుల శ్రీనివాస్ యాదవ్, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ పట్నం మాణిక్యం, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాలు రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి బహుమతిగా

## ఆరు మున్సిపాలిటీలు: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య ....

ఆలేరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ గా అంగడి ఆంజనేయులును, కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య వారిని అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించిన తర్వాత కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఉన్న మొదటిసారిగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో పార్టీకి పట్టం కట్టడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విజయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా పంపించడం గర్వంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరువైనది అన్నారు. ఆలేరు లో కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు పేరుపేరునా



ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి కోసం చేయాలని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు చర్చించాలని ఎన్నికల తర్వాత అన్ని అఖిలపక్షాలు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పథకంలో ఆలేరును ముందుంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఆలేరు బ్లాక్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, సీనియర్ నాయకులు కట్టెకుమ్మల సాగర్ రెడ్డి, ఎమ్మెస్ విజయకుమార్, ఎండి జైనుద్దీన్, దూడల రాజు, ముదికొండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు లో ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్స్...



**ఆలేరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు గా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున ఎన్నికల అధికారి ఆర్డిఓ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. రెండవ వార్డు కౌన్సిలర్ గా వానరాశి మరియమ్మ మార్క్, ఆరవ వార్డు కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, ఏడో వార్డు కౌన్సిలర్ బీజన బాలమణి భాస్కర్, 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు, పదో వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్, 12వ వార్డు కౌన్సిలర్ జెట్ట నిరజా సిద్దులు లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, సహాయ అధికారి దూడల వెంకటేష్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే. బి. ఎన్ .యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరు ఫిబ్రవరి 16 ప్రభాత సూర్య :** మండలం లోని శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో కే. బి. ఎన్.యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్. అలాగే ముత్తంగి జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలో రాహుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శివరాత్రి జాగరణ అంటే భక్తి మాత్రమే కాదు, ఐక్యత, క్రమశిక్షణ, సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనడం కూడా ముఖ్యమని. యువత తమ సమయాన్ని సృజనాత్మక కార్యకలాపాలకు వినియోగిస్తూ ఆరోగ్యకరమైన క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ టోర్నమెంట్ యువతకు వేదికగా నిలిచి, ప్రతిభను వెలికితీయడమే కాక సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించేదిగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, "భక్తి -- క్రీడ -- ఐక్యత" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ప్రారంభం

## జగిత్యాలలో కుదిరిన సయోధ్య

### మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సమిండ్ల వాణిని ఎంపిక

### వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌కు అవకాశం

జగిత్యాల: తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. ఇరువర్గాలతో సిఎం రేవంత్ మాట్లాడి సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వర్గానికి ఛైర్‌పర్సన్ పీఠం దక్కింది. దాంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ చైర్మన్ పదవికి పర్వీన్‌ను ఎన్నుకున్నారు. మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవులను జీవన్‌రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్‌రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ చైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.







# మునుగోడు శివాలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు
- అంబరానంటిన పెళ్లి వేడుకలు
- ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి.. ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- హరహర ..ఓం నమః శివాయ నామస్మరణ
- ఆలయాన్ని అబివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే
- ఓం నమః శివాయ నామస్మరణతో బస్మాభిషేకం
- భక్తుల పునకాలతో పల్లకి సేవ
- అన్నదానం ప్రారంభించిన కోమటిరెడ్డి లక్ష్మీ



**మునుగోడు, ఫిబ్రవరి 16(ప్రభాత సూర్య):** నల్లగొండ జిల్లాలోనీ అతి ప్రాచీనమైన శివ రామాలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు...ఈనెల 14 న తోరణాలంకరణ గణపతి పూజతో ప్రారంభమైన వేడుకలు సోమవారం స్వామి వార్ల పల్లకి సేవతో ముగిశాయి..ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం వేకువ జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు..ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఓం నమః శివాయ నామస్మరణతో మార్మోగింది..భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యములో ఏర్పాట్లు చేశారు..మధ్యాహ్నం 4 గంటలకు అలంకరణ సేవ కార్యక్రమం నిర్వహించారు..స్వామి వార్ల కళ్యాణం సందర్భంగా ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి ఇంటి నుండి సంప్రదాయంగా పట్టు వస్త్రాలు తీసుకొచ్చారు..ఆలయ ప్రాంగణంలో రాత్రి 9 గంటలకు నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు..ఆలయ కమిటీ సభ్యులు,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు,సాధారణంగా స్వాగతం పలికారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ఆధ్వర్యములో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు..జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కల్యాణం తిలకించారు..శంభో శంకర,ఓం నమః శివాయ నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది..కల్యాణములో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు..కళ్యాణం తదనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవి ముదిరాజ్ ల ఆధ్వర్యములో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..రాత్రి 12 గంటలకు నిర్వహించిన లింగోద్భవం కార్యక్రమంలో భక్తులు,శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భస్మాభిషేకం నిర్వహించారు..బస్మాభిషేకం నిర్వహిస్తున్న సమయములో భక్తులు పునకాలతో ఊగిపోయారు. సోమవారం రోజు మధ్యాహ్నం 1 గంటలకు పార్వతి పరమేశ్వరుల పల్లకి సేవ నిర్వహించారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి పాల్గొని ఆలయములో పూజలు నిర్వహించారు..ఆలయములో సర్పంచ్ దంపతులు నిర్మాణం చేపడుతున్న ఆలయ వసతి గృహ నిర్మాణం పరిశీలించి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ గీత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిని అలవరుచుకోవాలి అని,ఆలయ అభివృద్ధికి తోడ్పడాలన్నారు..త్వరలో ఆలయ అభివృద్ధికి నిపుణులతో మాట్లాడి అభివృద్ధికి సహకరిస్తామన్నారు.. ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ... శివరామ ఆలయములో ప్రతి ఏటా జరిపే మహా శివరాత్రి ఉత్సవాలకు గ్రామ ప్రజలు సహాయసహకారాలు అందిస్తున్నారని, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొనడం సంతోష దాయకం అని,వారికి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు..ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ మాజీ చైర్మెన్,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు,శివ స్వాములు ,వివిధ గ్రామాల ప్రజలు, పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సంగారెడ్డి మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

### తొమ్మిది మున్సిపాలిటీల చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక పూర్తి

### సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అధికారులు

### జహీరాబాద్, ఇంద్రేశం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక రేపటికి వాయిదా








ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 16: సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలకు ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య మార్గ నిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.సంగారెడ్డి మున్సిపల్ ప్రత్యేక సమావేశం అదీకృత అధికారి జడ్పీ సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆయా పార్టీల సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో అధీకృత అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు, పారదర్శకంగా పూర్తయ్యింది. జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, అందోల్ -- జోగిపేట్, కోహిర్, నారాయణఖేడ్, ఇస్నాపూర్, గుమ్మడిదల గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. అయితే జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో సరిపడా కోరం లేనందున ఆయా మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. మున్సిపల్ కమిషనర్లు, అదీకృత అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు మొదటగా వార్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు సరి పడు కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు.చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించి, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపాలిటీ వారీగా చైర్మన్, వైస్ చైర్మన్‌ల వివరాలు: ఆందోల్- జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ గా సోమ్మిరెడ్డి గారి కృష్ణారెడ్డి,( కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ( కాంగ్రెస్), గడ్డపోతారం చైర్ పర్సన్ గా శ్రీమతి గద్దె సుష్మ, బిఆర్ఎస్ వైస్ చైర్మన్ గా లక్ష్మ గోని మహేందర్ గౌడ్ (బిఆర్ఎస్) గుమ్మడిదల చైర్మన్ చిన్న పాపాని కుమార్ గౌడ్ ( బిఆర్ఎస్ ) వైస్ చైర్ పర్సన్ గా శ్రీమతి చిమ్ముల సంధ్య( బిఆర్ఎస్ ) ఇస్నాపూర్ చైర్ పర్సన్ గా శ్రీమతి మోతే సుమలత ( బిఆర్ఎస్)వైస్ చైర్ పర్సన్ గా శ్రీమతి పట్లోళ్ల మాధవి ( కాంగ్రెస్) జిన్నారం చైర్మన్ గా నక్కిర్తి యాట జనార్ధన్ ( బిఆర్ఎస్) వైస్ చైర్మన్ గా వంగెట్టి ప్రతాప్ రెడ్డి (బీజేపీ ) కోహిర్ చైర్మన్గా ఎం. అశోక్ ( కాంగ్రెస్) వైస్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ హన్నన్ జావిద్ ( కాంగ్రెస్) నారాయణఖేడ్ చైర్మన్గా నగేష్ కుమార్ షట్కార్( కాంగ్రెస్)వైస్ చైర్మన్ గా దారం శంకర్ ( కాంగ్రెస్)సదాశివపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీమతి మునిపల్లి అంజమ్మ( కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా శ్రీమతి హెచ్. రేణుక ( కాంగ్రెస్) సంగారెడ్డి చైర్ పర్సన్ గా శ్రీమతి కూన వనిత ( కాంగ్రెస్)వైస్ చైర్మన్ గా షేక్ షఫీ అహ్మద్ ( కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇంద్రేశం, జహీరాబాద్ మున్సిపాలిటీలలో కోరం లేకపోవడంతో ఎన్నిక రేపటికి(17.02.2026) వాయిదా పడింది.చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.